

మీ జీకే.. ఓకేనా?

# కరెంట్ మీటర్

**1** క్వాంటమ్ కంప్యూటింగ్ రంగంలో సరికొత్త విప్లవం సృష్టించేలా.. గూగుల్ ఆవిష్కరించిన సరికొత్త చిప్ ఏది?

**2** 440 బిలియన్ డాలర్ల సంపదను సృష్టించి.. ఈ ఘనత సాధించిన మొట్టమొదటి వ్యక్తిగా రికార్డు సృష్టించిన అమెరికా వ్యాపార దిగ్గజం ఎవరు?

**3** ఐక్యరాజ్య సమితి అత్యున్నత పర్యావరణ పురస్కారం 'చాంపియన్స్ ఆఫ్ ఎర్త్ అవార్డ్'కు ఎన్నికైన భారతీయ పర్యావరణ శాస్త్రవేత్త ఎవరు?

**4** నైపుణ్యాలు కలిగిన యువతకు కేంద్రంగా గుర్తింపు పొంది.. ఎమర్జింగ్ టాలెంట్ విభాగంలో జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో నిలిచిన నగరం ఏది?

**5** గంటకు వెయ్యి కిలోమీటర్ల వేగంతో వెళ్లగలిగే వినూత్న ట్రైన్ నెట్‌వర్క్‌ను చైనా ఇంజినీర్లు ఇటీవలే ఆవిష్కరించారు. మాగ్లెవ్ ట్రైన్ నెట్‌వర్క్ సాయంతో ప్రయాణించే ఈ రైళ్లను ఏమని పిలుస్తున్నారు?

**6** అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రష్యాలో తయారైన ఓ యుద్ధనౌక.. తాజాగా భారత నౌకాదళంలో చేరింది. ఇండియన్ నేవీ సామర్థ్యాన్ని మరోమెట్టు ఎక్కించగలిగే సామర్థ్యమున్న ఆ యుద్ధనౌక పేరేంటి?

**7** ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుకు ఓ సంప్రదాయం ఉన్నది. క్రిస్మస్ పండుగ తరవాతి రోజు (డిసెంబర్ 26)న తప్పకుండా టెస్ట్ మ్యాచ్ ఆడుతుంది. ఆ మ్యాచ్‌ను ఏమని పిలుస్తారు?



**8** సముద్రపు నీటిలో కలిసి, కొన్ని గంటల్లోనే కరిగిపోయే పర్యావరణ హిత ప్లాస్టిక్‌ను తాజాగా ఏ ఆసియా దేశపు శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు?

**9** అతిపిన్న వయసులోనే వరల్డ్ చెస్ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్న భారత గ్రాండ్‌మాస్టర్ ఎవరు?

**10** తాజాగా తిరుగుబాటుదారుల ఆక్రమణతో దేశాన్ని వీడిన మధ్య ఆసియా దేశం సిరియా అధ్యక్షుడు ఎవరు?


















## జవాబులు

1. విల్లో క్వాంటమ్ చిప్
2. ఎలాన్ మస్క్
3. మాధవ్ గాడ్గిల్
4. హైదరాబాద్
5. టీ-ఫ్లయిట్స్
6. ఐఎన్ఎస్ తుశిల్
7. బాక్సింగ్ డే టెస్టు
8. జపాన్ శాస్త్రవేత్తలు
9. దొమ్మరాజు గుకేశ్ (18 ఏళ్లు)
10. బషర్ అల్ అస్సద్